01ATP24F_01ATP24F.qxd 24-11-2024 PM 11:29 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 25 నవంబర్ 2024 పేజీలు : 04

అధికార పార్టీ ప్రజాప్రతినిధి ఇలాఖాలో

మైనింగ్ మాఫియా

- దాడికి పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులు
- చోద్యం చూస్తున్న పోలీసులు నష్టపోతున్న లీజుదారులు ప్రశ్నించిన వారిపైనే దాడులు,
- అక్రమ కేసులు రూ.కోట్లల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి

భూగర్భగనుల శాఖ జిల్లా కార్యాలయం

అధికార పార్టీకి చెందిన నాయకుల దాడిలో ధ్వంసమైన వాహనాలు

భూగర్భగనుల శాఖ డిడి వెంకటేశ్వర్లు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబరు 23, ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి ఇలాఖాలో మైనింగ్ మాఫియా రాజ్యమేలుతోంది. నిబంధనలకు అనుగుణంగా, అనుమతులతో నడుపుతున్న లీజుదారులపైన అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు దాడులకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. సంబంధిత మైనింగ్ అధికారులు కూడా అధికారపార్టీ నాయకుల ఆగడాలను, అక్రమ మైనింగ్‌ను చూస్తూ ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నారు. కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో సర్వే నెంబరు 564లలో 32 ఎకరాలలో మైనింగ్ చేసేందుకు లక్ష్మి వెంకటేశ్వర మినరల్స్ కంపెనీ 2022 సంవత్సరంలో అనుమతి తీసుకుంది. దీనికి మైనింగ్ శాఖ నుంచి అన్ని అనుమతులు ఉన్నాయి. ఈ అనుమతులు 2036 సంవత్సరం వరకు వర్తిస్తాయి. కొన్నాళ్లు మైనింగ్ సాఫీగా సాగింది. ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో ఆదాయం వచ్చింది. కానీ ఎన్నికల అనంతరం పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

అధికార పార్టీ ప్రజా ప్రతినిధి పేరు చెబుతూ బెదిరింపులు...

జిల్లాకు చెందిన అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి పేరు చెప్పి కొందరు అధికార పార్టీ నాయకులు మైనింగ్ మాఫియాకు తెర తీశారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి పేరు చెబుతూ పోలీసుల సహకారంతో అనుమతుల పొందిన లక్ష్మి వెంటేశ్వర మినరల్స్ యజమానులపైన, అక్కడ పని చేస్తున్న సిబ్బందిపైన భౌతికదాడులకు పాల్పడ్డారు. ఈ విషయం పోలీసుస్టేషన్‌కు చేరింది. కానీ అక్కడి పోలీసులు అధికారపార్టీకే వత్తాసు పలికారు. నిబంధనల అనుగుణంగా సర్వే నెంబరు 564లో మైనింగ్ చేస్తున్నారు. కానీ ఆ సర్వే నెంబరు పక్కన ఉన్న మరో 547, 535 సర్వే నెంబర్లలో, గొట్కూరు గ్రామం 131 సర్వే నెంబర్లలో దాదాపు 16 ఎకరాలలో అధికార పార్టీకి చెందిన నాయకులు సదరు ప్రజాప్రతినిధి పేరు చెబుతూ అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారు. సుమారు మూడు కోట్ల రూపాయల మట్టిని అక్రమంగా తవ్వి అమ్ముకున్నారు. ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా రాయల్టీ రూపంలో ఆదాయం రాలేదు. మట్టిని అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసేందుకు మైనింగ్ అధికారులు వెళ్లగా వారిపై కూడా దాడులకు పాల్పడ్డారు.

బాధితులపైనే అక్రమ కేసులు బనాయింపు...

తమకు న్యాయం చేయాలని లక్ష్మి వెంకటేశ్వర మినరల్స్ యజమాన్యం, సిబ్బంది పోలీసుస్టేషన్‌కు వెళ్లి సిఐకు ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు బాధితులపైనే అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు ఇంతటితో ఆగకుండా అనుమతులు పొందిన లక్ష్మి వెంకటేశ్వర మినరల్స్‌కు చెందిన లీజు భూముల్లో కూడా అక్రమంగా తవ్వకాలు చేపట్టారు. ఇదేమని ప్రశ్నించగా వారిపైనే దాడులకు పాల్పడ్డారు. క్వారీపై దాడి చేసి అక్కడి వాహనాలను ధ్వంసం చేశారు. అక్కడ పని చేస్తున్న సిబ్బందిపై భౌతికదాడులకు పాల్పడ్డారు. ఇదేమని ప్రశ్నించగా తాము అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి అనుచరులమని బెదిరించారు. తమపై దాడి చేసి, వాహనాలను ధ్వంసం చేసి, భౌతిక దాడులు పాల్పడ్డారని లక్ష్మి వెంకటేశ్వర మినరల్స్ కంపెనీ యజమాని రవికుమార్, తన సిబ్బందితో కలిసి పోలీసుస్టేషన్‌కు వెళ్లగా కేసు తీసుకోవడం లేదు. పైగా ఎదురు కేసులు పెట్టిన బాధితులనే పోలీసులు వేధించి హింసిస్తున్నారు. అటు అధికారపార్టీ నాయకుల బెదిరింపులు, ఇటు పోలీసుల అక్రమ కేసులతో లక్ష్మి వెంకటేశ్వర మినరల్స్ కంపెనీ యజమాన్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమకు జరిగిన అన్యాయంపైన గ్రీవెన్స్‌డేలో కలెక్టరుకు అర్జి సమర్పించారు. సిఐ న్యాయం చేయడం లేదని ఎస్పీకు కూడా ఫిర్యాదు చేశారు. పోలీసులు మాత్రం అధికార పార్టీ ప్రజా ప్రతినిధి ఇలాఖా కావడంతో అధికార పార్టీకి చెందిన వారికే వత్తాసు పలుకుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేసి, అక్రమ మైనింగ్‌ను

మిగతా 3లో...

ప్రజా సంక్షేమం కోసం కాదు కమీషన్ల కోసమే జిల్లేడు బండ ప్రాజెక్ట్

-ఈ ప్రాజెక్ట్ చూస్తుంటే అశ్చర్యమేస్తోంది -ఇంత పెద్ద ప్రాజెక్ట్ దేశంలో ఎక్కడాలేదు -మంత్రి సత్యకుమార్‌యాదవ్

ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తున్న మంత్రి సత్యకుమార్, పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్‌రెడ్డి

రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

ముదిగుబ్బ, నవంబర్ 24 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు వారి స్వార్థప్రయోజనాల కోసమే జిల్లేడుబండ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారని ప్రజా సంక్షేమం పేరుతో కమీషన్ల కోసమే రైతుల నెట్టిన గుదిబండ వేశారని మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని జిల్లేడుబండ ప్రాజెక్ట్‌ను ఆదివారం కూటమి నాయకులు మంత్రి సత్యకుమార్‌యాదవ్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ చిలకం మధుసూదన్‌రెడ్డిలకు ముంపు బాధిత రైతులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బాధిత రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ స్వార్థ ప్రయోనాల కోసం గత పాలకులు ఈ ప్రాంతంలో నప్రాజెక్ట్ నిర్మాణం అవసరం లేకు న్నా కేవలం వారి ధనార్జన కోసమే ఇక్కడ ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారన్నారు. దాదాపు ఈ ప్రాజెక్ట్ వల్ల 3 గ్రామాల్లోని ప్రజలు దాదాపు 1650 ఎకరాల భూములను కోల్పోవాల్సి వస్తోందన్నారు. అంతేకాకుండా 2021లో ప్రారంభమైన ఈ నిర్మాణం ఎన్నికల వరకు కూడా ఎలాంటి గ్రామ సదస్సులు నిర్వహించకుండా ప్రజలను మభ్యపెడుతూ దోచుకునే ప్రయత్నం చేశారన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ప్రాజెక్ట్‌ల పేరుతో రాష్ట్రాన్ని దోచేశారని ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా చేశారన్నారు. గత ప్రజాప్రతినిధులు వారి కమీషన్ల కోసం అవసరం లేనిచోట ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కేవలం ఇక్కడ ముందున్న ప్రాజెక్ట్ 0.48 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించిన జిల్లేడుబండ ప్రాజెక్ట్‌ను 2.48 టిఎంసిల సామర్థ్యంతో నిల్వ చేసేందుకు ఎందుకు పెంచారో ఇక్కడ ఎవరికి అర్థం కాదన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను చూస్తుంటే ఈ దేశంలో ఎక్కడా కూడా ఇంత పెద్ద కట్ట నిర్మాణం చేయలేదన్నారు.ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ 50 వేల కోట్లతో నిర్మిస్తున్నా ఈ ప్రాజెక్ట్ పొడవు కేవలం 2.6 కిలోమీటర్లు మాత్రమేనన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తుంటే కేవలం 24 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2.48 టిఎంసిల నీటి కోసం 8 కిలోమీటర్ల మేర ప్రాజెక్ట్ నిర్మించడం ఎవరికి అంతపట్టడంలేదన్నారు. ఎక్కడైనా ప్రాజెక్ట్‌లు నిర్మించాలంటే ఆ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తే తప్పా అక్కడ ప్రభుత్వాలు డ్యాంల నిర్మాణం చేపట్టలేదన్నారు. ఇక్కడ మాత్రం ఈ డ్యాం నిర్మాణం చూస్తుంటే విడ్డూరంగా వుందన్నారు. ఇక్కడ డ్యాం కావాలని ఏ ఒక్క రైతు ముందుకు వచ్చి ప్రభుత్వాన్ని అడిగింది లేదని అలాంటప్పుడు ఇక్కడ డ్యాం ఎవరి ప్రయోజనాల కోసం అన్నది ఇక్కడ వున్న రైతులు అర్థం చేసుకోవాలన్నారు. ఆ ప్రాజెక్న కింద దాదాపు 3 గ్రామాలకు చెందిన రైతుల భూములు 2 వేల ఎకరాలు ముంపుకు గురవుతుంటే కనీసం రైతులతో సమావేశం కాకుండా దౌర్జన్యంగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పనులు ప్రారంభించారన్నారు. ఒకచోట డ్యాం చేపట్టాలంటే ఆ పరిసర ప్రాంతాల ప్రజలతో సమావేశమై వారిని ఒప్పించి వారి అంగీకరం పొందిన తరువాతే డ్యాం నిర్మాణం చేపడతారని అటువంటి ఏది లేకుండా కేవలం అధికారం వుందనే నెపంతో దౌర్జన్యంగా ఇలాంటి పనులు చేపట్టడం ఎక్కడ చూడలేదన్నారు. మూడు రోజులు క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి ఈ ప్రాజెక్ట్‌పై వినతిపత్రం అందించామని ఈ నేపథ్యంలోనే ఇక్కడి రైతులతో సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు ఆమోదయోగ్యమైన నష్టపరిహారం అందిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్‌నాయుడు, రమేష్‌బాబు, పట్టణ, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ మనోహర్, ఎంపిపి ఆదినారాయణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కురుబలు అన్ని రంగాల్లో రాణించాలి

- రాష్ట్ర చేనేతజౌళిశాఖామంత్రి సవితమ్మ - అట్టహాసంగా శ్రీకనకదాస కాంస్య విగ్రహావిష్కరణ
- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి - వేలాదిగా తరలివచ్చిన కురుబలు

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

భక్తకనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి

గుంతకల్లు, నవంబర్ 24 పభాతవార్త

కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర చేనేతజౌళిశాఖామంత్రి ఎస్.సవితమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని బీరప్పగుడి సర్కిల్‌లో కురుబల ఆరాధ్యదైవం శ్రీభక్తకనకదాస కాంస్య విగ్రహావిష్కరణ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం గుంతకల్లప్ప కళ్యాణమండపంలో కురుబ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు సోమశేఖర్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ కురుబలు ఐక్యంగా వుంటే ఏదైనా సాధించవచ్చున్నారు. బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేసిన ఘనత కనకదాసకు దక్కుతుందన్నారు. 1982లో నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించిన రోజే బలహీనవర్గాలకు స్వాతంత్ర్యం వహించదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా అదేబాటలో నడుస్తూ బలహీనవర్గాలకు పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే నైపుణ్యాభివృద్ధి సెంటర్లను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని కొనియాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి 50 శాతం సబ్సిడీ రుణాలు ఇస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు మెగా డిఎస్‌సిపై సంతకం, దీపం-2 కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి ఏటా 50 వేల మంది మహిళలకు టైలరింగ్‌లో రెండు నెలల శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. 10వ తరగతిలో ప్రతిభ చూపిన పేద విద్యార్థులకు కురుబ సంఘం తరుపున ఉన్నత చదువులు అభ్యసించడానికి ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ శ్రీభక్తకనకదాసు, వాల్మీకి మహర్షి ఆదర్శపాయులని కొనియాడారు. అంతకుముందు రైల్వే గ్రౌండ్ నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా కనకదాసు చిత్రపటాన్ని కురుబల సాంప్రదాయం ప్రకారం గొరవయ్యల నాట్యంతో వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, కురుబ సంఘం రాష్ట్ర డైరెక్టర్ దేవేంద్రప్ప, టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్, సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్, ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, బళ్లారి డిప్యూటి మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్, మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, జెడ్‌పిటిసి కదిరప్ప, కురుబ సంఘం జిల్లా అధికారప్రతినిధి కె.చంద్రశేఖర్, కౌన్సిలర్ లింగన్న, పాల మల్లికార్జున, కురుబ సంఘం పెద్దలు బసప్ప, లింగప్ప, మందారప్ప, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం ఎలాంటి ఆందోళన వద్దు

- చికిత్స ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది - జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్

బాధితులను పరామర్శించిన ఇన్‌చార్జ్ మంత్రి టిజి.భరత్

శింగనమల, నవంబర్ 24 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం తలగాసి పల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు-ఆటో ఢీ కొన్న సంఘటనలో మృతి చెందిన, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ భరోసా ఇచ్చారు. ఆదివారం అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో రోడ్డు ప్రమాద ఘటనలో మృతిచెందిన, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను, వారికుటుంబ సభ్యులను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి టిజి.భరత్ పరామర్శించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, జిల్లాఎస్పీ జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారితో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మాట్లాడుతూ.. డాక్టర్లు మంచిగా వైద్యం అందిస్తున్నారా, ప్రమాద ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. గాయపడిన వారికి ఎలాంటి ఆందోళన వద్దని ధైర్యంచెప్పారు. చికిత్స ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని, 24 గంటలు దాటిన తర్వాత సిటీ స్కాన్ చేయాలని, అనంతరం ఇంకా చికిత్స అవసరం అయితే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తెలిపారు. అనంతరం చికిత్సకు సంబంధించిన వివరాలను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు.

ఫ్యాన్ రిపేరి సాధ్యమేనా..?

- సతీష్ రెడ్డికి ఫిర్యాదుల వెల్లువ
- పురం వైసిపీలో కుమ్ములాటలు

మాట్లాడుతున్న ఇన్చార్జ్ దీపిక, చిత్రంలో సతీష్ రెడ్డి, ఉషశ్రీ

హిందూపురం నవంబర్ 24 ప్రభాతవార్త

పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా మా తీరు మారదు.. కుమ్ములాడు కుంటూనే ఉంటాం అని నిరూపిస్తున్నారు.. హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నవీన్ నిశ్చల్, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ తాత్కాలిక చైర్మన్ బలరాం రెడ్డి వర్గాలుగా చీలి పోయారు. గ్రూపు తగదాలను పరిష్కరించి ఫ్యాన్ రిపేర్ చేసేందుకు స్వయంగా పార్టీ అధినేత వైయస్ జగన్ రంగంలోకి దిగారు. ప్రత్యర్థి రాజకీయ పార్టీ పైన ఎలా పోరాడాలి అనే దాని కన్నా సొంత పార్టీలో ప్రత్యర్థులను ఎలా తొక్కాలి.. ఒకరిపై మరొకరు ఫిట్టింగులు ఎలా పెట్టాలి.. అని ఆలోచించుకోడానికే తమ పార్టీ నాయకుల టైం సరిపోతుందని ఆ పార్టీ కార్యకర్తల నుంచి తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో కడప జిల్లా నుంచి ఆ పార్టీ అధికార ప్రతినిధి వేంపల్లి సతీష్ రెడ్డి ఆదివారం హిందూ పురం వచ్చారు. పార్టీ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి కార్యాలయంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో ఆయన అంతర్గత సమావేశం నిర్వహిం చారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ హాజరయ్యారు. సమావేశంలో ప్రధానంగా ఒక నాయకుని పై ఫిర్యాదులు చేసినట్టు తెలిసింది. పార్టీకి ద్రోహం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. రెండు గంటల పైగా ఈ సమావేశం జరిగినట్లు సమాచారం. కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, పార్టీ కురుబ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, చిలమత్తూర్ ఎంపీపీ పురు షోత్తం రెడ్డి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, మార్కెట్ యార్డ్ ఆర్కే ఖలీల్, కౌన్సిలర్లు ఆసిఫుల్లా, రామచంద్ర, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సతీష్ రెడ్డి సమావేశంకు వస్తారన్న సమాచారంతో నవీన్ తన కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను సమీకరించారు. అయితే మధ్యాహ్నం భోజనం సమయం వరకు నిరీక్షించినప్పటికీ అయన రాకపోవడంతో వెనుతిరిగినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన కీచు లాటల జీన్స్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కూడా కొనసాగుతున్నాయి. పొరుగునే ఉన్న పెనుకొండ నియోజకవర్గంలో కూడా ఆ పార్టీ నాయకుల మధ్య కొమ్ములాటలు జోరుగా సాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలో హిందూపురంలో ఫ్యాన్ రిపేరీ చేసి నాయకుల మధ్య ఐక్యత కుదుర్చాలి అన్న పార్టీ అధినేత జగన్ ఆలోచన నెరవేరడం డౌటే అని చెప్పవచ్చు.

కమ్మకులం అంటేనే పది మందికి సాయం చేసే కులం

- కాకతీయ ఉద్యోగుల కార్తిక వనభోజనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి - ఎమ్మెల్యేకు విద్యారణ్య నృసింహ భారతి స్వామి ఆశీర్వచనాలు

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త

కమ్మకులం అంటేనే పదిమందికి అన్నం పెట్టి సాయం చేసే గుణం ఉన్న కులం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాప్తాడు మండలం హంపాపురంలో జరిగిన కాకతీయ ఉద్యోగుల కార్తిక వన భోజన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కమ్మకులస్తులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. కార్తిక వనభోజనాలు మహోత్సవానికి హాజరైన శృంగేరీ శంకరమఠం పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేక ఆశీర్వచ నాలు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. కార్తిక మాసంలో అన్ని ప్రాంతాల్లో క మ్మ కులస్తులు వన భోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నారని, కానీ మన జిల్లాలో మాత్రం ఇది జరగలేదన్న బాధ నాలో ఉండేదన్నారు. ఇలాంటి సమయంలో కాకతీయ ఉద్యోగుల సంఘం వారు వన భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్ప డంతో ఎంతో సంతోషించామన్నారు. తన వంతుగా ఏదైనా సాయం కావా లన్నా అందిస్తానని చెప్పానన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టే గొప్ప గుణం ఉన్న కులం కమ్మ కులం అని దగ్గుపాటి అన్నారు. అలాగే కష్టంలో ఉన్నవారికి సాయం అందించడంలో కూడా కమ్మకులం ఎప్పటికీ ముందు ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఏవి జరిగినా తనవంతుగా సహకరిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

కదిరి దేవరపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో చోరీ

చోరీ ఘటనపై ఆరా తీస్తున్న డిఎస్పీ రవిబాబు

- స్వామి వారికి అలంకరించిన బంగారు, వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లిన దుండగులు
- ఆలయ పరిసర ప్రాంతాలలో క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్ బృందాల తనిఖీలు

కంబదూరు, నవంబర్ 24 ప్రభాతవార్త

కంబదూరు మండలం కదిరిదేవరపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శనివారం రాత్రి జరిగిన చోరీ ఘటన కలకలం రేపింది. కంబదూరు పోలీసులు,గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు శనివారం సాయంత్రం కార్తిక మాసం పూజ జరిగిన అనంతరం అక్కడె వరు లేకపోవడంతో అర్ధరాత్రి సమయంలో దుండగులు ఆలయం తాళాలను పగలగొట్టారు. దేవతా మ ఊర్తులకు అలంకరించిన విలువైన బంగారు వెండి ఆభరణాలను, హుండీని ధ్వంసం చేసి నగదును ఎత్తుకెళ్లినట్లు

మిగతా 3లో...

రైతుల భూముల సర్వే నెంబర్ల మిస్సింగ్‌పై విచారణ

-19 ఎకరాలకు గాను 27 మంది రైతుల నెంబర్ల వివరాలపై ఆర్డీఓ ఆరా

హైవే భూములను పరిశీలిస్తున్న ఆర్డీఓ

గోరంట్ల, నవంబర్ 24 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని నిర్మాణ దశలో వున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు కోల్పోయి నష్టపరిహారం అందని రైతుల మిస్సింగ్ సర్వే నెంబర్లపై పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ ఆదివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ మారుతిప్రసాద్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా కొండాపురం, మల్లెల ప్రాంతంలోని 11 ఎకరాల భూమికి సంబంధించి 17 మంది రైతులకు నష్టపరిహారం అందకపోవడంపై ఆమె క్షేత్రస్థాయిలో విచారణ ప్రారంభించారు. ముఖ్యంగా సర్వే నెంబర్లలో మిస్సింగ్ ఖాతాలను గుర్తించి సంబంధిత భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు సర్వే చేపడుతున్నట్లు ఆర్డీఓ తెలిపారు. అలాగే గౌనివారిపల్లి పొలంలో 8 ఎకరాల భూమికి సంబంధించి 10 మంది రైతులకు నష్టపరిహారం రావాల్సి వుంది. ఇందులో భాగంగా ఈ భూములపై సైతం సర్వే నెంబర్ల గుర్తింపులో అధికారులు నిమగ్నమయ్యారు.

రెడ్డిచెరువు కట్ట వద్ద స్కూల్, చెరువు కట్ట పరిశీలన :

చెరువు ఆక్రమణలను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని రెడ్డిచెరువుకట్ట గ్రామం వద్ద గల ప్రభుత్వ పాఠశాల ముందు గ్రామానికి ఎందిన ఒక వ్యక్తి ఆ పాఠశాలకు దారి లేకుండా కంచె వేశాడన్న గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆర్డీఓ సువర్ణ ఆ స్కూల్ ప్రాంతాన్ని సందర్శించారు. అలాగే గ్రామస్తుల ఫిర్యాదు మేరకు చెరువుకట్ట ఆక్రమణలపై తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయి సర్వే చేసి హద్దులు నిర్ణయించి నివేదిక ఇవ్వాలని ఆర్డీఓ స్థానిక తహశీల్దార్ మారుతిప్రసాద్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో ఆధార్ తప్పనిసరి

- జిల్లా ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి (కల్చరల్), నవంబర్ 24, ప్రభాతవార్త

ప్రతి సోమ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి వచ్చే అర్జీదారులు తమ ఆధార కార్డు తప్పనిసరిగా తీసుకు రావాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున ప్రతి సోమవారం లేదా ఎప్పుడైనా జిల్లా ఎస్పీ గారి కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదులు పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు

రొద్దం నవంబర్ 24 ప్రభాతవార్త

మహారాష్ట్ర ఎన్నికల్లో ఫలితాలలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మహాయుతి కూటమి విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రమైన రొద్దంలో బిజెపి నాయకులు కార్యకర్తలు బాణాసంచి పీల్చుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా కన్వీనర్ వేణుగోపాల్ మాట్లాడుతూ దేశం మొత్తం మోడీ నామముతో మారు మ్రోగుతుందని బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత పేదలకు రైతులకు మహిళలకు పెద్దపీట వేస్తూ చేయూత అందిస్తుందని అందుకే దేశంలో బిజెపి పార్టీ రోగుతోందని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగాధరప్ప నారాయణరెడ్డి మహాదేవ్ నరసింహులు మోహన్ ప్రధాన కార్యదర్శి ఈ పవన్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

38 పోలింగ్ బూత్‌లకి గాను 9 ఫిర్యాదులు

కొత్తచెరువు నవంబర 24. ప్రభాతవార్త

కొత్తచెరువు మండలంలో మొత్తం రెండు రోజులు పాటు నిర్వహించిన ప్రత్యేక బూత్ లెవెల్(ప్రత్యేక ఓటర్ నమోదు) కార్యక్రమంలో (క్యాంపెనింగ్) లో మండల వ్యాప్తంగా 38 బూత్ లు కి గాను కేవలం 9 మంది నుంచి నూతన ఓటర్ నమోదు , సవరణ లు పై ఫిర్యాదులు అందినట్లు తాసిల్దార్ నీలకంఠారెడ్డి తెలిపారు అందులో ఫారం 6 (ఓటర్ నమోదు) 07 మంది నూతన ఓటర్లు నమోదు కాగా, ఫారం7 (ఓటర్ల తొలగింపు) లో ఫిర్యాదులు అందలేదు, అలాగే ఫారం .8 (సవరణ /మార్పు) లో ఇద్దరు వ్యక్తులు మాత్రమే ఓటర్ లిస్టులో సవరణ చేసుకున్నట్లు తాసిల్దార్ తెలిపారు

నేడు కంబదూరులో ఎమ్మెల్యే పర్యటన

కంబదూరు, నవంబర్ 24 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేడు (సోమవారం) కంబదూరులో పర్యటించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కంబదూరు పేరూరు రోడ్డు విస్తరణ భూమి పూజ కార్యక్రమానికి సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే విచ్చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి టిడిపి, జనసేన, బిజెపి కూటమి నేతలు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని మండల కన్వీనర్ శివన్న తెలిపారు.

హాల్‌టికెట్లు నిరాకరిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

ప్రస్తుతం పరీక్షలు సమీపిస్తున్నందున ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికైనా హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కాకుండా నిరోధించడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అందులో కలెక్టర్ మాట్లాడుతూ, కళాశాల ఫీజు చెల్లించకపోవడం వల్ల కొంతమంది డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం, వారిని పరీక్షలను రాయనీకపోవడం జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను ఎట్టిపరిస్థితుల్లో హోల్డ్ చేయకూడదని ప్రభుత్వం గైడ్లైన్స్ ఇచ్చిందన్నారు. ఎవరైనా కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల సర్టిఫికెట్లను హోల్డ్ చేయడం చేస్తే సంబంధిత కళాశాలను బ్లాక్ లిస్టులో పెట్టడం, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఫీజును కళాశాలల అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని త్వరలో ప్రభుత్వం జీవో ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున కళాశాలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని, ఏ కళాశాలలోనూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు పెట్టరాదని సూచించారు.

పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ

రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పీ

గుడిబండ నవంబరు 24 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ను పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్‌ల వార్షిక తనిఖీ సందర్భంగా స్టేషన్ ను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను పరిశీలించి,నేరాలకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు.అలాగే పెండింగ్ కేసులను త్వరత గతిన పూర్తి దర్యాప్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మడకశిర రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ ముని ప్రతాప్,ఎఎస్ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్స్ మహమ్మద్ రఫీ, పాతన్న, చంద్ర నాయక్ హోం గార్డ్ రామప్ప తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా కనకదాస జయంతి ఉత్సవాలు

కనకదాసు దేవాలయంలో విశేష పూజలు దృశ్యం,గోరవయ్యల చేత విశేష పూజలు

అమరాపురం నవంబర్ 24ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం నందు ఆదివారం కనకదాస జయంతి వేడుకల సందర్భంగా ఉత్సవాలను ఘనంగా అమరాపురం కురుబ యువకసంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అమరాపురం పట్టణంలోని కురుబ వీధిలో ఉన్న కనకదాస దేవాలయం నందు జయంతి ఉత్సవాల సందర్భంగా అర్చకులు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10 గంటలకు మహిళలు స్వామివారికి హారతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పురాతన ఆచారాల ప్రకారం గొరవయ్యలతో దేవాలయ ప్రాంగణంలో దోనీసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి మరియు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. సాయంత్రం కనక మహర్షి చిత్రపటాన్ని అమరాపురం పట్టణము నందు మేళ తాళాలతో, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగింపునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రతోపాటు కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు కూడా పాల్గొని స్వామివారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఏపిడబ్ల్యుజె మండల కమిటీ ఏర్పాటు

ఏపిడబ్ల్యుజె మండల కమిటీని ఏర్పాటు చేసిన దృశ్యం

లేపాక్షి, నవంబర్ 24 ప్రభాతవార్త

లేపాక్షి మండల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ మండల కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎంపికైంది. ఏపిడబ్ల్యుజె శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, కార్యదర్శి బాబు నేతృత్వంలో మండల ఏపిడబ్ల్యుజె కమిటీ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండల ఏపిడబ్ల్యుజె కమిటీ అధ్యక్షులుగా కట్ట శశాంక్, ఉపాధ్యక్షులుగా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా సందీప్‌కుమార్, కార్యదర్శిగా నవీన్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. దీంతో లేపాక్షి మండల ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు వారిని అభినందించారు.

భగవాన్ సాయిబాబా చూపిన సేవ మార్గంలో పోలాండ్ దేశస్థురాలు

పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

కొత్తచెరువు నవంబర్ 24 ప్రభాతవార్త

పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న క్రిస్టినా

శ్రీ భగవాన్ సత్యసాయిబాబా చూపిన సేవ మార్గంను అనుసరిస్తూ పుట్టపర్తి కొత్తచెరువు తదితర ప్రాంతాల్లో గుడిసెలు వేసుకొని సంచార జీవనం సాగిస్తున్న పేదలకు పది రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన పోలాండ్ దేశానికి చెందిన సాయి భక్తురాలు క్రిస్టినా పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది సంవత్సరానికి ఒకటి లేదా రెండుసార్లు పుట్టపర్తికి విచ్చేసి రూరల్ ప్రాంతంలో ఉన్న పేదలను గుర్తించి తన వంతు సహాయక సహకారాలు అందజేస్తున్నారు అందరిని మానవసేవే మాధవసేవ ప్రేమించు అందరిని ఆదరించు అన్న బాబా సూక్తిని ఆచరిస్తూ ఆమె ముందుకు వెళ్తున్నారు అలాంటి సాయి భక్తురాలని పలువురు ఆమె యొక్క దాతృత్వాన్ని ప్రశంసిస్తున్నారు.

నారాయణ సేవ చేసిన సత్యసాయి భక్తులు

పుట్టపర్తి టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త

నారాయణ సేవలో పాల్గొన్న రవిశంకర్ దంపతులు

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో శ్రీ సత్యసాయి భక్తులు ఓంకారం ఆధ్వర్యంలో దంపతులు మాల రవి శంకర్ లు (నారాయణ సేవ) అన్న వస్త్రధానాలు నిర్వహించారు. శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకల అనంతరం ఆదివారం పుట్టపర్తిలో మాల రవిశంకర్ దంపతులు సత్యసాయి భక్త బృందంతో కలిసి భజనలు నిర్వహించారు. దాదాపు 200 మంది మహిళలు, పురుషులు సత్యసాయి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓంకారం జన్మదినాన్ని పురస్కరించుకొని కుమారుడు రవిశంకర్ ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి అన్న వస్త్ర దానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున తోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థి అత్యాచార ఘటనను ఖండించిన ప్రజా సంఘాలు

- సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన

మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ధర్మవరం, నవంబర్ 24 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని స్థానిక కళాజ్యోతి సర్కిల్‌లో ఆదివారం మధ్యాహ్నం సిఐటియు మండల కన్వీనర్ జెవి.రమణ ఆదినారాయణ మాట్లాడుతూ.. విశాఖలో లా విద్యార్థిపై అదే తరగతి చదువుతున్న వంశీ అనే అబ్బాయి, అతని స్నేహితులు కలిసి అఘాయిత్యానికి పాల్పడి శారీరకంగా, మానసికంగా హింసించడం జరిగింది. మన రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు మహిళలపై జరుగుతూనే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని, మన రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో జయమ్మ,చౌడమ్మ, ముంతాజ్, ఎస్.నాగవేణి, ఐ.లక్ష్మిదేవి, ఫరియాన, వరలక్ష్మి, వసంతమ్మ, సుబ్బరత్నమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కవితోత్సవం

ధర్మవరం రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త

జయసింహా, సత్యనిర్ధారన్

పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్‌లో డిసెంబర్ 1వ తేది ఉదయం 9:30 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ధర్మవరం కవితోత్సవ వేడుకలను (కవి సమ్మేళనం) నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు జయసింహా, ప్రధాన కార్యదర్శి సత్యనిర్ధారన్ తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా రచయితల సంఘం దాదాపురెండు సంవత్సరాల నుంచి దేశ భక్తి, మత సామరస్యం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై సామితీ సామాజిక కార్యకర్తలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే ధర్మవరంలో కవితా ఉత్సవాన్ని 100 మంది కవులతో నిర్వహిస్తున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్ యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కవితోత్సవంలో చేనేత కష్టాలు, వృద్ధాప్య జీవిత అంశంపై 20 లైన్లకు మించని కవితలను పాటలను వినిపించవచ్చునని వారు తెలిపారు.

ఆసక్తి కలవారు సెల్ నెంబర్ 9440929894, 949401846కుగాని సంప్రదించవచ్చునని తెలిపారు. కావున ఇటువంటి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అక్రమ మద్యం విక్రయదారుడు అరెస్టు

కొత్తచెరువు నవంబర్ 24. ప్రభాతవార్త

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఆదివారం సాయంత్రం పుట్టపర్తి ఎక్సైజ్ అధికారులు వారికి అందిన సమాచారం మేరకు కొత్తచెరువు మండల పరిధిలోని బైరా పురం క్రాస్ వద్ద అక్రమ మద్యం విక్రయిస్తున్న కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి ఆ వ్యక్తి నుంచి అక్రమ మద్యం 09 బాటిళ్ళు స్వాధీనం చేసుకో ఆ వ్యక్తి నీ అరెస్టు చేసి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి నాగరాజు సబ్ ఇన్స్పెక్టర్ బి. ఉమా మనోహర్రాజు తెలిపారు

సిఐటియులో చేరిన సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులు

పుట్టపర్తి టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త

పట్టణంలోని హనుమాన్ కూడలి వద్ద ఉన్న సత్యసాయ పంప్ హౌస్ వద్ద సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ సందర్భంగా సత్యసాయి తాగునీటి సరఫరా వైయస్సార్ టి యు సి యూనియన్ నుండి రాజారెడ్డి, నరేష్ తో పాటు మరో 28 మంది కార్మికులు సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఓబులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సిఐటియు కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిందని, తమ డిమాండ్ల సాధన సిఐటియు తోనే సాధ్యమని పేర్కొన్నారు. అలాగే పలు డిమాండ్లతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు పైపల్లీ గంగాధర్, పెడపల్లి బాబా తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

వైసీపీ ప్రభుత్వంలో విధానపరమైన లోపాల వల్ల జిల్లెడ బండ జలాశయ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

బుక్కపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని కొనసాగించాడని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మండిపడ్డారు. బుక్కపట్నం మండలం రామసాగరం పంచాయతీ గోపాలపురం సమీపంలోని పొడరాలపల్లి వద్ద గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన జిల్లెడు బండ జలాశయ ప్రాజెక్టును రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో విధానపరమైన లోపాల వల్ల రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు విద్య రంగం తోపాటు వైద్య రంగాల్లోనే కాకుండా అనేక ఇతర రంగాల్లో తీవ్ర ఆర్థిక విధ్వంసానికి గురై ప్రజలు బాగా నష్టపోయారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో జిల్లెడు బండ ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి వైసిపి ప్రభుత్వంలో 3400 ఎకరాలు రైతుల నుంచి తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల స్థానిక రైతులకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులకు అన్యాయం జరిగే విధానాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కూటమి ప్రభుత్వం తీసుకోబోదని పేర్కొన్నారు. ఈ విషయంపై మంత్రి సత్యకుమార్ , నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ,సంబంధిత మంత్రి నిమ్మల రామానాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి రైతులకు పూర్తి న్యాయం చేయాలని కోరుతామని తెలిపారు. జిల్లెడు బండ జలాశయ ప్రాజెక్టు నిర్వాసితులకు తప్పకుండా ఈ కూటమి ప్రాంతంలో న్యాయం చేసే విధంగా ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండలం లోని మారాలా గోపాలపురం కృష్ణాపురం ముదిగుబ్బ మండలంలోని పొడగాళ్లపల్లి తదితర గ్రామాల రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువతను మంచి ఆలోచనలో పయనింప చేద్దాం

- టింబక్టు కలెక్టివ్ సంస్థ వ్యవస్థాపకులు, మేరీ, బబ్లు

యువతను ఉత్సాహ పరుస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లోని యువతను, మంచి ఆలోచనలతో అభివృద్ధి దిశలో పయనింపచేద్దామని, టింబక్టు కలెక్టివ్ సంస్థ వ్యవస్థాపకులు మేరి, బబ్లు అన్నారు. ఆదివారం ఆ సంస్థ చిగురు కార్యక్రమం ఆధ్వర్యంలో స్థానిక చింతవనం కార్యాలయం ఆవరణంలో కోలాహలంగా యువత సమ్మేళన వేడుకను ఘనగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత అవసరాలను, ఆలోచనలను, ఆశయాలను, లక్ష్యాలను, వారి కలలను వారి నుంచే తెలుసుకుని తమ సొంత గ్రామలు ఎలా ఉండాలని వారి నుంచి చర్చ ద్వారా కనుగొని, వారు కలలుగన్న గ్రామాల కోసం తమ వంతు యువత భాగస్వామ్యాన్ని పెంచేలా చేయాలన్నారు. ప్రస్తుత కాలంలో యువత కెరీర్ పై ఉన్న అపోహలను తొలగిస్తూ, విభిన్నమైన కెరియర్ అవకాశాల గురించి వివరించుకుంటూ సమాజం అలాగే పర్యావరణంతోటి మనం మంచి సంబంధాలు కొనసాగిస్తే మన గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తామని వచ్చిన అతిథులతో వారు పంచుకున్నారు. ఈ కార్యక్రమం యువతకు అతిపెద్ద అవకాశంగా భావించి 350 మంది యువతి, యువకులు పాల్గొని తమ ఆలోచనలను సరైన దిశలో పయనించేలా అవకాశాలను కల్పించుకుంటూ యువతా సంఘాలను ముందుకు తీసుకెళ్తామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు మేరి, బబ్లు, సిబ్బంది, రమేష్, దోహిత, కార్తిక్, విభా, శ్రీకాంత్, జయశ్రీ పావని, పూర్ణిమ, చిగురు కార్యకర్తలు, వాలెంటీర్లు ముఖ్య యువత ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం

- ధర్మవరం రెవెన్యూ డివిజన్ ఏపియుడబ్ల్యూజే అధ్యక్షులు, కార్యదర్శిలు

మాట్లాడుతున్న ఏపియుడబ్ల్యూజే నాయకులు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

ధర్మవరం రెవెన్యూ డివిజన్‌లోని పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం ఏపియుడబ్ల్యూజె రాజీలేనిపోరాటం చేస్తుందని ఆ యూనియన్ డివిజన్ అధ్యక్షులు జానుపాటి మోహన్, ప్రధాన కార్యదర్శి జాంపుల అజయ్ చౌదరిలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పోతులకుంట రోడ్డులోగల ఎన్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రెవెన్యూ డివిజన్ ఏపియూడబ్ల్యూజే తొలి కార్యవర్గ సమావేశం ఆధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సంరద్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జానపాటి మోహన్, జాంపుల అజయ్‌చౌదరి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అతిపెద్ద యూనియన్ ఏపియుడబ్ల్యూజే అన్నారు. అట్లాంటి యూనియన్‌లో మనమంతా భాగస్వాములు అవ్వడం శుభ పరిణామమన్నారు. ఇదే ఉత్సాహంతో మనందరం కలిసికట్టుగా ఉంటూ మన హక్కుల కోసం మన సమస్యల పరిష్కారం కోసం కృసి చేయాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే జిల్లా నాయకులు ఎం.రామాంజినేయులు, జివి.నారాయణ, పూలమూర్తి ప్రసాద్, పామాల నాగేంద్ర, డివిజన్ నాయకులు కెవి.భాస్కర్‌రెడ్డి, భీమినేని వెంకటేశ్వర చౌదరి, చింతారమణ, రామకృష్ణ, మహాదేవరెడ్డి, వెంకటనాయుడు, గోల్డ్ ప్రసాద్, మహానందరెడ్డి, ఆదినారాయణ, గుత్తా గోపాల్, హరికృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మినీ మహా సభ :

ఏపియుడబ్ల్యూజే రాష్ట్ర జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో త్వరలో మినీ మ హా సభ నిర్వహించడానికి కార్యవర్గం ఏకగ్రీవ తీర్మాణం చేసింది. ఈ సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులను ఆహ్వానిస్తున్నట్లు ఈ సమావేశంలో కమిటీ పేర్కొంది.

జర్నలిస్టుల ఐక్యతతోనే ప్రగతి

- ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు - ఏకగ్రీవంగా నూతన కమిటీల ఎన్నిక

ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షులు పుల్లయ్య

గౌరవ అధ్యక్షులు ప్రకాష్‌ను, ప్రధాన కార్యదర్శి జగదీష్‌ను సత్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు

హిందూపురం టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త

సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించే జర్నలిస్టులు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యతతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్

యాక్సిడెంట్‌లో మరణించిన దళిత కుటుంబాలకు 20 లక్షల ఎక్స్‌గ్రేషియ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి - విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తరగాసిపల్లి క్రాస్ వద్ద ప్రమాదం జరిగిందని వీరంతా ఎల్లుట్ల గ్రామానికి చెందిన దళిత కుటుంబీకులు పని నిమిత్తం ఆటోలో వెళ్లి పని ముగించుకుని తమతమ ఇండ్లకు తిరిగి వెళ్తున్న సమయంలో ఆర్‌టిసి బస్సు, ఆటోను ఢీ కొట్టడం జరిగిందని ఆటోలో వెళ్తున్న దళిత కుటుంబంనకు చెందిన కూలీలు అక్కడి కక్కడే ఇద్దరు చని పోవడం జరిగింది.

ప్రమాదంలో గాయపడ్డ వారిని అనంతపురం ప్రభుత్వా సుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ఇద్దరు చనిపోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారని మొత్తం ఏడు మంది ఎల్లుట్ల గ్రామ నివాసులే చనిపోవడం జరిగింది. అందులో ఒకే కుటుంబానికి చెందిన భార్య, భర్తలిద్దరు చనిపోవడం జరిగింది. వీరి మరణంనతో కుటుంబీ కుల తోపాటు వారి పిల్లలు అనాధలుగా మిగిలిపోయారని గాయపడ్డ వారికి మె రుగైన సేవలు అందించాలని వారికి తక్షణ సాయం కింద ఐదు లక్షల రూ పాయలు ఇవ్వాలని మరణిం చిన వారికి 20 లక్షలు రూపా యలు కేటా యించి పిల్లలను చదివించే బా ధ్యత వారి కుటుంబాలలో ప్ర భుత్వ ఉద్యోగాలు తక్షణమే కేటాయించాలని, మరణించిన దళిత కుటుంబాలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం ఆదు కోవా లని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార త్రప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశా రు. ఈ సమావేశంలో వి హెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతి నిధి పెద్దన్నతోపాటు ఎమ్మా ర్పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య దళిత సంఘం నాయకులు ఎరుకుల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

నా గెలుపులో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో ఉంది

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ - ఘనంగా ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

అనంతపురం అర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త

నా గెలుపులో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ కా ర్యక్రమంలో మంత్రులు భరత్‌తోపాటు సత్యకుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, శింగనమల, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆ లం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఇతర ప్రజా ప్రతి నిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం నగరానికి చెందిన దూపకుంట్ల శబరి వర ప్రసాద్ ఆర్య వైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావ డం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతపురం వాసి రాష్ట్రస్థాయి పదవిలో ఉంటే ఎంతో గర్వకారణం అన్నారు. అనంతపురం నగరానికి ఎన్ని కలకు ముందు నేను కొత్తగా వచ్చినప్పటికీ, ఆర్యవైశ్యులు తమ కుటుంబ సభ్యుడిగా ఎంతో ఆదరించార న్నారు. నగరం లో ఆర్యవైశ్యులకు ఒక ప్రత్యేకంగా షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిర్మించాలని ఉందని, ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో వీటన్నింటినీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

పోతుల లక్ష్మినరసింహులు పద్మాశాలి కులస్థుల అభివృద్ధికి కృషి చేయాలి

పోతుల లక్ష్మినరసింహులును సన్మానించిన పద్మాశాలి సంఘ సభ్యులు.

అనంతపురం రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త:

రాష్ట్ర పద్మాశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు జిల్లాలోని పద్మాశాలి కులస్థుల అభివృద్ధికి కృషి చేయాలని పద్మాశాలి సంఘం సభ్యులు,పుత్తా ఎర్రిస్వామి,పుత్తా కొండమీద రాయుడు, మెటికలు రామకృష్ణ,చెన్న పురుషోత్తం,కుంటీమల్లి ప్రభాకర్,జింకా ప్రసాద్, పుత్తా వినయ్,పుత్తా అభి,పుత్తా అరవింద్, దేవరకొండ రామాం జినేయులు, దేవరకొండ సంగప్ప,దేవరకొండ మహేష్,దేవరకొండ సాయి,దేవరకండ ప్రవీణ్, దేవరకొండ చిరు,పుత్తా రాజశేఖర్ కోరారు. ఆదివారం అనంత రూ రల్ మండలం రాచానపల్లిలో గల అక్కమ్మగాని దేవస్థానం సమీపంలో పదా మ్మశాలి సంఘం వారు కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పద్మాశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు,పోర్రాళ్ల రవీంద్ర,గుర్రం యుగేందర్ విచ్చే యడంతో వారికి పద్మాశాలి సంఘ సభ్యులు, కులస్థుల పుష్ప గుచ్చాం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర బ్లంగా వారు మాట్లాడుతూ పద్మాశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు జిల్లాలోని పద్మాశాలి కులస్థుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసి జిల్లాలోని పద్మాశాలి కులస్థులు పడుతున్న కష్టలు, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పద్మాశాలి కులస్థుల అభి వృద్ధికి పాటుపడాలని కోరా రు. ఈ కార్ య క్రమంలో పద్మాశాలి కులస్థులు, మహిళాలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోతుల లక్ష్మినరసింహులుకు పుష్ప గుచ్చాం అందజేస్తున్న పద్మాశాలి సంఘ సభ్యులు

4 లేబర్ కోడ్‌లు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను కొనసాగించాలి

- రైతుల 3 నల్లచట్టాలను రద్దు చేయాలి

అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిర్వహిస్తూ జాతీయ కార్మిక, రైతు సంఘాల పిలుపుతో భాగంగా నవంబర్ 26న అనంతపురం కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదంచేయాలని ఆదివానం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లాప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, రైతు సంఘాల జిల్లా ప్రదాన కార్యదర్శిలు మల్లికార్జున, చంద్రశేఖర్‌రెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టాలను తుంగలో తొక్కి, 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. కార్పోరేట్లకు అనుకూ లంగా తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లను వెంనటే రద్దు చేసి 44 కార్మిక చట్టానలు కొనసాగించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వా లని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేసిన రైతు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ నెల 26న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఎఐటియుసి నగర అధ్యక్ష, కార్యదర్శిలు జి.చిర ంజీవి, వి.కృష్ణుడు, ఎఐటియుసి జిల్లా ఆఫీస్ బెరర్‌లు శ్రీనివా సులు, మల్లికార్జున, ఎఐటియుసి నాయకులు కృష్ణనాయక్, తిరుమలయ్య, నాగరాజు, ప్రశాంత్, నారప్ప,రాము, నారాయణ, భాష, పిడిఎస్‌యు జిల్లా కార్యదర ఇశ వీరేంద్ర, నగర కార్యదర్శి శంకర్, ఐఎఫ్‌టియు నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఇగ్నో నూతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో గల ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రి క విశ్వవిద్యాలయం (ఐజిఎన్‌ఓయు) అధ్యయన క ఏంద్రంలో ఆదివారం జులై-2024 సెక్షన్‌కు అడ్మిషన్ పొందిన నూతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఫేస్ టూ ఫేస్, విరుచ్వల్‌మోడ్ జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రాంతీయ కేంద్రం అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ బి.వై.మమత, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ యం.మురళీమోహన్‌రెడ్డి, అధ్యయన కేంద్రం అసిస్టెంట్ కోఆర్డినేటర్ దేవకీమణి, అకాడమిక్ కౌన్సిలర్స్, అధ్యయన కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. నూతన విద్యార్థులకు ఉద్దేశించి డాక్టర్ బి.వై.మమత మాట్లాడుతూ.. దూర విద్యా విధానములో ఐజి ఎన్ఓయు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలతోపాటు మన దేశంలో 3వేల అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రాల ద్వారా 7.5 లక్షల మంది ప్రతి సంవత్సరం విద్యనభ్యసిసు..న్నారని తెలిపారు. వివిధ వర్గాల వారి అవసరాల మేరకు ఐజిఎన్ఓయు 230 కోర్సులను అందిస్తున్నదని త ఎలిపారు. తదుపరి జులై 2024 సెషన్‌కు అడ్మిషన్ పొందిన నూతన విద్యార్థులకు ఐజిఎన్ఓయుకు సంబంధించిన బోధన, అసైన్‌మెంట్, పరీక్షల విధానాల గురించి అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ మురళీమోహన్‌రెడ్డి, అధ్యయన కేంద్రం అసిస్టెంట్ కోఆర్డినేటర్ దేవకీమణి వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు బి.వై.మమత సమాధానాలు ఇచ్చారు.

ఘనంగా నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అనంతపురం కల్చరల్, నవంబర్ 24 ప్రభాతవార్త

విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తామని విద్యార్థులకు ఎమ్మి గనూరు డిఎస్పీ మరూరు ఉపేంద్రబాబు ఉద్బోదించారు. ఆదివారం జీసస్ నగర్ జయమానెమ్మ కళ్యాణ మండపంలో ఉమ్మడి అనంతపురంజిల్లా నాయీబ్రాహ్మణ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నాయీబ్రాహ్మణ విద్యార్థుల ప్రతిభా పురస్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య అధ్యక్షత వహి ంచారు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు (ఆర్టిసి) సమన్వయం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు డ ిఎస్పీ మరూరు ఉపేంద్రబాబు, సుబ్రహ్మణ్యం, విశిష్ట అతిథులుగా పివి రమ ణయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి, బాలతాత, దేవప్ర సాద్‌రావు, ఏడు కొండలు, అనంతపురంరూరల్ ఎంపిడిఓ పులివర్తి దివాకర్, డిప్యూటీ ఈఈ వివేకానంద స్వామి, కార్పోరేటర్ శేఖర్‌బాబు, డైరెక్టర్లు ఆది నాంాయణ, కొంన ద్న, మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఎల్లనూరు ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. 10, ఇంటర్మి డియెట్ ద్వితీయ సం వత్సరం లో 2023-24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతి భ కనబర్చిన 50 మంది విద్యా ర్థుకు ప్రతిభా పురస్కా రాలు సరి ర్టిఫికెట్లు, నగదు బహుమతి అం దజేశారు. ఈసం దర్భంగా ము ఖ్య అతిథులు మా ట్లా డుతూ.. విద్య ద్వారానే ఏదైనా సాధించ వచ్చునన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణ పట్టుదలతో కృషిచేస్తే అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలగు శ్రీనిధి డైరెక్టర్ అనిమేష్‌బాబు, శివశంకర్, జెవి.రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాన్ని అందించిన దృశ్యం

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిభిరం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

.స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో ఆదివారం 6 ఆంధ్ర బాలికల ఎన్‌సిసి బెటాలియన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్నిప్రారంభించిన 6 ఆంధ్ర ఎన్‌సిసి బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ ఎల్ఎస్ కులకర్ని మాట్లాడుతూ.. రక్తదానము వలన వేరొక ప్రాణదానము చేసినట్లని రక్తదాతకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తిరిగి ఉత్పత్తి అవుతుందని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ పిఎల్.రెడ్డి, సెక్రెటరీ డాక్టర్ నిర్మలమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ డా.సి.ప్రభాకర్‌రాజు, రక్తదాన ఆవస్యకతను తెలియజేశారు. ఈ రక్తదాన శిభిరములో దాదాపు 60 మంది ఎన్‌సిసి ఉమెన్ క్యాడెట్స్, ఇతర విద్యా ర్థులు రక్తదానాలు చేశారు. రక్తదానముపై ఎన్‌సిసి క్యాడెట్ అవగాహన కల్గిం చుట వలన నగరానికి చెందిన కొంత మంది రక్తదాన శిభిం మునకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రములో కళాశాల అసోషియేట్ ఎన్‌సిసి అధికారి ఎం.జైను బేగం, జెసిఓ సబ్‌మెక్ బహదూర్ గర్బూజా, సూపరింటెండెంట్, నాగేంద్ర ప్రసాద్, రెడ్‌క్రాస్ డాక్టర్ రామి రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిభిరం నిర్వహిస్తున్న దృశ్యం

కవుల బయటకు రావాలి.. వారి మేధస్సు సమాజానికి ఉపయోగపడాలి

- శతాధికవి సమ్మేళనంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

- అనంత కవుల ప్రతిభను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త

సమాజంలో జరిగే అంశాల మీద కవుల స్పందన చాలా ముక్యమని, వారి మేధస్సు సమాజానికి ఉపయోగ పడాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నగరంలోని లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అనంత కవితోత్సవం పేరిట జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అధికార భాషా సం ఘం మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నగరంలో ఇంత మంది కవులు, కవయిత్రిలు ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. వీరు రాసిన పుస్తకాఉల, రచనలు సమాజానికి ఎంతోఉప యోగపడుతాయన్నారు. అయితే వీరంతా బయటకు వచ్చి ప్రభుత్వ కార్యక్ర మాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మీరు నిర్వహించే కార్యక్రమాల కు ఎప్పుడు పిలిచినా నేను వస్తానని దగ్గుపాటి అన్నారు. మీ ప్రతిభను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన గుర్తింపు వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంత కవితోత్సవం

మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్లూరి హరికృష్ణ నేతృత్వంలో వడ్డి సుధాకర్ అధ్యక్షతన జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం అనంత కవితో త్సవం పేరిట జాతీయ శతాధికా కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ హాజరై కవులు కవయిత్రులు సమాజానికి అద్దం పట్టాలని, సమా జాన్ని చైతన్య పరచాలని తెలిజేశారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్ర మాలు మరెన్నో నిర్వహించాలని లేపాక్షి ఫౌండేషన్ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.

27న విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

డిసెంబర్ 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పుర స్కరించుకుని విభిన్న ప్రతిభావంతులకు అనగా అంధులు,మూగ, శారీరక, మానసిక విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు ఈ నెల 27న ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభా వంతుల, హిజ్రా, సంక్షేమశాఖ సహాయ సంచాలకులు ఎస్.అబ్దుల్ రసూల్ ఒక ప్రకట నలో తెలిపారు. కావున పాల్గొన దలచిన వారు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని విభిన్న ప్రతిభావంతులు ఉదయం 9:00 గంటలకు ఆర్ట్స్ కళాశాలలో హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

బాధితులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల,

నవంబర్ 24 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం తలగాసి పల్లి క్రాస్ వద్ద జరిగినరోడ్డు ప్రమా దంలో గాయపడి చికిత్స పొందు తున్న పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన వారని ఆదివారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆంధ్రరాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్‌తో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ క్షతగాత్రులను పరామర్శించి వారి యోగ క్షేమాలు తెలుసుకుని వారికి భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండండి, కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఘనంగా ఉయ్యాల వాడ జయంతి వేడుకలు

అనంతపురం సిటీ, నవంబర్ 24 ప్రభాతవార్త

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి జయంతి వేడుకలను రెడ్డి సంఘం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. నగరంలోని ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏపి రెడ్డి సంఘం నేతలు మాట్లా డుతూ.. భారత స్వాతంత్ర్యం రాకముందే బ్రిటీష్ దుష్ట పాలనను ఎదురించి తిరుగుబాటు చేసి రేనాటి పౌరుషాన్ని పరిచయం చేసిన తెలుగు వీరుడు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపి రెడ్డి సంఘం నేతలు పాటిల్ రామకృష్ణరెడ్డి, చవ్వా హనుమంతరెడ్డి, కృష్ణరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, మోక్షిత్ రెడ్డి, సుబ్బారెడ్డి, కోనారాజారెడ్డి, కృష్ణరెడ్డి, సోమిరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవిశేఖ ర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ ప్రజాప్రతినిధి ఇలాఖాలో మైనింగ్ మాఫియా

అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - దాటవేత ధోరణిలో మైనింగ్ శాఖ...

(మొదటి పేజీ తరువాయి) మైనింగ్ శాఖకు చర్యలు తీసుకునే అధికారం ఉన్నా దాటవేట ధోరణిలో ఉంటున్నారు. కేవలం సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారు. ప్రత్యక్షంగాను, పరోక్షయంగాను అధికార పార్టీకి వారికే మద్దతు తెలుపుతున్నారు. తాము అక్రమ మైనింగ్‌ను అడ్డుకుంటామని పైకి చెబుతూ లోలోపల తాము ఏమీ చేయలేమని చేతులు ఎత్తేస్తున్నారు. మైనింగ్ శాఖ రెండు నాలుకల ధోరణితో అధికార పార్టీకి చెందిన నాయకుల ఆగడాలు మరింత పెచ్చుమీరాయి. దీంతో వారు ఆడిరదే ఆటగాను, పాడిరదే పాటగాను సాగుతోంది. బాధితులు అందజేసిన ఫిర్యాదు సహితం పక్కన పెట్టి ఆ ఫిర్యాదు పత్రాన్ని మాయం చేశారు. తమకు ఎలాంటి ఫిర్యాదు పత్రం అందలేదని బుకాయిస్తూ తప్పించుకుంటున్నారు. మైనింగ్ శాఖ అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లా మైనింగ్ శాఖ ఉన్నతాధికారి అసమర్థతతోనే అక్రమమైనింగ్ యథేచ్ఛగా సాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాక్షాత్తు కలెక్టరు కూడా బాధితులకు న్యాయం చేయాలని చెప్పినా మైనింగ్ శాఖ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని న్యాయం చేయాలి రవికుమార్, లక్ష్మి వెంకటేశ్వర మినరల్స్ యజమాని స్థానిక అధికార పార్టీకి చెందిన నాయకులు అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి పేరు చెబుతూ అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారు. అన్ని పక్కా అనుమతులతోను, నిబంధనలతోను మైనింగ్ చేస్తున్న నా స్థలంలో కూడా అక్రమంగా చొరబడ్డారు. ఇదేమని ప్రశ్నించగా తమకు మామూళ్లు ఇవ్వాలని బెదిరిస్తున్నారు. తమపైన భౌతిక దాడులకు పాల్పడ్డారు. ఆస్తి నష్టం జరిగింది. దీనిపైన కలెక్టరుకు, ఎస్పీకు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశాం. ఆరు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నాం. పోలీసులు మాత్రం అధికార పార్టీకి చెందిన వారికే వత్తాసు పలుకుతున్నారు. అధికార పార్టీ నాయకులపైన సాక్షాయాత్తు మైనింగ్ అధికారులే పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసేందుకు వెళ్లిన మైనింగ్ అధికారుల మీదనే దాడి చేశారు. తాము లీజుకు తీసుకున్న స్థలంలో అక్రమంగా మట్టిని తవ్వుతున్నారు. ఇదేమని ప్రశ్నించిన తమపైన దాడి చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీసులు స్పందించి అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలి. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.అక్రమ మైనింగ్‌ను అడ్డుకుంటాం జి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ డైరెక్టరు, మైనింగ్ అండ్ జియాలజీ శాఖ, అనంతపురం జిల్లా అక్రమ మైనింగ్‌ను అడ్డుకుంటాం. తమ శాఖ అధికారులతో తనిఖీ చేపడుతాం. కలెక్టరు కూడా ఆదేశించారు. నిబంధనల విరుద్ధంగా అక్రమ మైనింగ్ ఎవరు చేసిన తప్పు. తమ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం. బాధితులు ఫిర్యాదు చేసిన అర్జి కనిపించడం లేదని ప్రశ్నించగా దీని పట్ల డిడి వెంకటేశ్వర్లు దాటవేత ధోరణితో వ్యవహరించారు. ప్రతి దానికి అధికారులతో మాట్లాడుతామని నిర్లక్ష్యపు సమాధానం ఉన్నతాధికారి నుంచి రావడం పలు అనుమానాలకు తావిస్తోంది.

కదిరి దేవరపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో చోరీ

ఆలయాన్ని పరిశీలిస్తున్న క్లూస్ టీం

ఆలయ పరిసర ప్రాంతాలను తనిఖీ చేస్తున్న డాగ్ స్క్వాడ్

(మొదటి పేజీ తరువాయి) ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. సిసి కెమెరాలు లేకపోవడంతో చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించడం కష్టతరంగా మారింది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో ఆదివారం కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్ బృందాలతో కలిసి తనిఖీలు చేపట్టడంతోపాటు ఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. విషయం తెలుసుకున్న ఆలయ ఈఓ దేవదాసు ఉఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. చోరీకి పాల్పడిన దుండగులను పట్టుకుంటామని తెలియజేశారు. గ్రామస్తులు, దేవాదాయ శాఖ అధికారులు ఆలయంలో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

దానిమ్మ పంటను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, నవంబర్ 24 ప్రభాతవార్త

రాప్తాడు మండలం, హం పా పురం గ్రామం సమీపంలో ఉన్న ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ వ్యవసాయ క్షేత్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సందర్శించి, దానిమ్మ పంట దిగుబడిని పరిశీలించా రు.

దానిమ్మ పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

నూతన గృహ ప్రవేశానికి హాజరై టిడిపి రాప్తాడు మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళి

రాప్తాడు, నవంబర్ 24 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిషత్ కార్యాలయం ఎన్ఆర్ఇజి విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పరంధామ నూతన గృహ ప్రవేశ క

04ATP24_04ATP24.qxd 24-11-2024 PM 11:30 Page 1

రోడ్డుప్రమాదంలో గాయపడ్డ వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శ

- అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియోతోపాటు అన్ని విధాలా ఆదుకుంటాం

బాధితులను పరామర్శిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గార్లదిన్నె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం చాలా బాధాకరమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడి సవేరా ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న బాధితులను ఆయన జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, శింగనమల టూ మెన్ కమిటీ సభ్యులు నరసనాయుడు, కేశవరెడ్డితోకలిసి పరామర్శించారు. సవేరా ఆసుపత్రికి ఆదివారం ఉదయాన్నే వెళ్లి బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన దినసరికూలీలు పొట్టకూటికోసం వచ్చి ఇలా రోడ్డుప్రమాదానికి గురి కావడంచాలా బాధాకరమన్నారు. ఇప్పటికే ఈ ప్రమాదంలో 8 మంది చనిపోయారన్నారు. మిగిలిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు చెప్పారన్నారు. మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు ఐదు లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాగాప్రకటించిందని, వారి కుటుంబాలకు భవిష్యత్తులో ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని చెప్పారు. గాయపడ్డ వారిని పూర్తిస్థాయిలో ఉచితంగా వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగారామ్, మాజీ కార్పొరేటర్లు సరిపూటి రమణ, రాజారావు, కురుబ నారాయణస్వామి, సరిపూటి శ్రీకాంత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని పర్యటకంగా అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ హామీ - 7వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ - ప్రత్యేక పూజలు నిర్వహించిన సునీత, శ్రీరామ్-జ్ఞాన దంపతులు

స్వామి వారిని దర్శించుకున్న పరిటాల సునీత కుటుంబ సభ్యులు

మాట్లాడుతున్న పరిటాల సునీత, శ్రీరామ్‌లు

స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న పరిటాల కుటుంబ సభ్యులు

రాప్తాడు, నవంబర్ 24 ప్రభాతవార్త

హంపాపురం సమీపంలోని శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధిచేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. 39 అడుగుల ఎత్తు, 150 టన్నుల బరువుతో ఏకశిల ఆంజినేయస్వామి విగ్రహంతో ఏర్పాటైన మౌనగిరి క్షేత్రం 7వ వార్షికోత్సవంలో పరిటాల కుటుంబ సభ్యులు పాల్గొనారు. పరిటాల సునీతతోపాటు పరిటాల శ్రీరామ్, జ్ఞాన దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలన్నీ పరిశీలించారు. ఇక్కడ భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని నిర్వాహకులు ఎమ్మెల్యే దృష్టికి తీసు కొచ్చారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. మౌనగిరి క్షేత్రాన్ని పర్యటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడ భక్తులకు అవసరమైన గదులు, తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అలాగే జాతీయ రహదారి నుంచి మౌనగిరి క్షేత్రం వరకు రోడ్డు కూడా వేయిస్తామని సునీత అన్నారు.

పోలీసులు కూర్చునే నేరాలను అరికట్టే రోజులు వచ్చాయి

- తక్కువ సిబ్బందితోనే విప్లవాత్మకమైన మార్పులు - 24 మంది సిబ్బందికి గాను ఆరుగురే పని చేస్తున్నారు

- గ్రామాలు ప్రశాంతంగా ఉండాలంటే పోలీసులకు ప్రజల సహకారం అవసరం - డిఎస్పీ వెంకటేశ్వర్‌రావు

అగళి, నవంబర్ 24 ప్రభాతవార్త

పోలీసులు కూర్చునే నేరాలను అరికట్టే రోజు వచ్చిందని డిఎస్పీ వ ఎంకటేశ్వర్‌రావు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా అగళి పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతోపాటు నేరాల శాతాన్ని ఎస్ఐ వీరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. క్రైం రేట్ తక్కువగా ఉంది కానీ, ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని, గతంతో పోలిస్తే తగ్గాయి కానీ ప్రజల్లో రోడ్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించాల్సిన వసరం ఉందన్నారు. ఇక్కడి ప్రజల్లో అవగాహన తక్కువ ఉందన్నారు. అన్ని విషయాల్లో ప్రజలకు అవగామన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, రోడ్డు నిబంధనలు, అక్షరాస్యత, మట్కా, పేకాట, ఆన్లైన్ గేమింగ్ వంటి వాటి వల్ల కలిగే అనర్థాలను వివరించి వాటిపై అవగాహన కల్పించి అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. అగళి పోలీస్‌స్టేషన్‌లో 24 మంది సిబ్బందికి గాను ఆరుగురు పని చేస్తున్నారని, ఈ ఆరుగురితోనే మంచి పాలన పోలీసింగ్ పనితీరును కనబరుస్తున్నారని తెలిపారు. ప్రతి మండలానికి డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేయడంతోపాటు సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామని వాటి ఏర్పాటుతో పని పూర్తి కాదని అవి పని చేస్తున్నా యా లేదా, పని చేస్తే ఎలా, వాటిరికార్డు అయిన వాటిని ఎలా తీసు కోవాలి వాటిని ఎలా వాడాలి, అమర్చాలి అనే విషయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అసాంఘీక కార్యకలాపాలను ఎట్టిపరిస్థితుల్లో నూ ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండాలంటే పోలీసులకు ప్రజల సహకారం ఉండాలన్నారు. పోలీసు శాఖలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తామన్నారు. సాంకేతికత అలా ముందుందని వారు తెలిపారు. కేసులు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ తయారు చేయడం, సిడి ఫైల్ తయారు చేసి కోర్టుకు పంపుతామని తెలిపారు. గుడిబండ, రొళ్ల, అమరాపురం పోలీస్‌స్టేషన్‌లకు త్వరలోనే కొత్త ఎస్ఐలను నియమిస్తామని డిఎస్పీ తెలిపారు. ఎస్ఐ వీరేష్, సిఐ రాజ్‌కుమార్ పనితీరును అభినందించారు. ఎవరూ ఇబ్బందులకు గురై బాధపడకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకుంటారని తెలిపారు. వీరి వెంట ఏఎస్ఐలు శ్రీరాములు, బషీర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

2047 కల్లా పేదరికం లేని ఆర్థిక ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే చంద్రబాబు ధ్యేయం

బుక్కపట్నం ఆయకట్టుకు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

బుక్కపట్నం నవంబర్ 24, ప్రభాతవార్త

చెరువులకు నీళ్లు ఇచ్చిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమైందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం చెరువు కింద ఉన్న ఆయకట్టు భూములకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం నీటిని విడుదల చేశారు. ముందుగా బుక్కపట్నం చెరువు లో ఉన్న గంగ కు రైతులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజ చేసి తూము గేట్లు ఎత్తి ఆయకట్టుకు నీటిని విడుదల చేసిన అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఒకసారి గత చరిత్రను పరిశీలిస్తే ఈ ప్రాంత చెరువులకు నీళ్లు ఇచ్చిన ఘనత ఒక తెలుగుదేశం ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందనన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే ,టిడిపి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ బడ్జెట్ లో సుమారు 16 వేల కోట్లపైనా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047 విజన్ లక్ష్యంతో పేదరికం లేని ఆర్థిక ఆంధ్రప్రదేశ్ గా మార్చాలనే లక్ష్యంతో పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు ఈ రాష్ట్రానికి పూర్వం అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా పేరు ఉండేదని దాన్ని తిరిగి కొనసాగిస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతొందన్నారు. అదేవిధంగా అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాలను హార్టికల్చర్ ,అగ్రికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాదిస్తోం దన్నారు. వీటితోపాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయా లనే ఉద్దేశ్యంతో బుక్క పట్నం చెరువులో బోటింగ్‌ను ఈ మధ్యనే ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు .ఈ ప్రాంతంలో రెస్టారెంట్లు ,ప్రత్యేక హోటల్స్ ఏర్పాటుకు కొన్ని కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి ఈ ప్రాంతానికి ఆదాయం పాటు అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం చెరువు మధ్యలో సత్తా సాయి విగ్రహం ఏర్పాటుకు కృషి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. బుక్కపట్నం చెరువును ఎల్లప్పుడూ పూర్తిగా నీటితో నింపి మధ్యలో సత్యసాయి బాబా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు ముఖ్యంగా బుక్కపట్నం చెరువు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతిపెద్ద చెరువు అన్నారు ఈ చెరువు నీటి సామర్థం 0.05 టీఎంసీలు ఉంటుందని ఈ చెరువు ఆయకట్టు కింద సుమారు పదివేల ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు. ఎంతో కరువు ఉన్న సమయంలో కూడా మూడుసార్లు ఈ చెరువును కృష్ణాజిల్లాలతో నింపిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి తోనే సాధ్యమైందని తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చెరువులకు నీళ్లు ఇవ్వలేదు కానీ టిడిపి ప్రభుత్వంలో వేసిన శిలాఫలకాలను మాత్రం ధ్వంసం చేసిందని వారు చేసిన ఘనకార్యము ఇంత తప్పితే చేసిన అభివృద్ధి శూన్యం.చుక్క నీరు చెరువులకు ఇచ్చింది ఏ మాత్రం లేదని వైసిపి నేతలపై మండిపడ్డారు. బుక్కపట్నం చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చెరువు కట్టను పటిష్టం చేసి కంప చెట్లను తొలగిస్తామ్ నారు అదేవిధంగా చెరువు మధ్యలో బాబా విగ్రహం ఏర్పాటు చేసి మరో హుస్సేన్ సాగర్ల పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,బుక్కపట్నం ,కొత్తచెరువు ,పుట్టపర్తి మండలాల అయకట్టు రైతులు ,స్థానిక ప్రజాప్రతినిధులు,స్థానిక కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం ఆయకట్టుకు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

త్రీ వీలర్ ఆటోలన్నీ బ్యాన్ చేయండి

- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి పది లక్షలు ఇవ్వండి

- తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. గార్లదిన్నె మండలంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జెసి ప్రభాకర్‌రెడ్డి స్పందించారు. మృతుల కుటుంబాలను జెసి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. త్రీ వీలర్ ఆటోల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రతి నెల ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతుందని పదులసంఖ్యలో చనిపోతున్నారని ఆయన ఆందోళన చేశారు. త్రీ వీలర్ ఆటోలను నడిపే సమయంలో డ్రైవర్‌తోపాటు ఇటు పక్కన కూలీలు, ప్రయాణికులను కూర్చోపెట్టుకుంటున్నారని, ఈ పరిస్థితుల్లో ఆటో డ్రైవర్ స్టిరింగ్ తిప్పలేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన వివరించారు. ఈ పరిస్థితిలో త్రీ వీలర్ ఆటోలన్నీ బ్యాన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గార్లదిన్నె మండలంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతోపాటు పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారం 5 లక్షలు సరిపోదని పది లక్షలు ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు. ఏం చేయాలి, నష్టపరిహారంతోపాటు బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్‌పై స్పందించకపోతే బాధిత కుటుంబాలు మొత్తం జిల్లా కలెక్టర్ దగ్గర ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో దీనిగురించి నేను కలెక్టర్‌ని కలుస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి టిడిపి నేత రవీంద్రారెడ్డి తదితరులు కూడా ఉన్నారు.

మాట్లాడుతున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

దేశంలో ఇంతకన్నా అనాలోచితమైన ప్రాజెక్టు మరొకటి లేదు

- రైతుల సమ్మతం లేకుండా ఒక అడుగు కూడా ముందుకు వేయం - జిల్లేడు బండ ప్రాజెక్టుపై రైతులకు పరిటాల శ్రీరామ్ హామీ - మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే సింధూరరెడ్డి, పల్లె రఘునాథరెడ్డి, మధుసూధన్‌రెడ్డితో కలిసి ప్రాజెక్టు పరిశీలన -రైతులు ఒప్పుకుంటేనే ప్రాజెక్టుపై ముందుకు వెళ్తాం.. మంత్రి సత్యకుమార్

ప్రాజెక్టును పరిశీలిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ తదితరులు

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు

ధర్మవరం, నవంబర్ 24 ప్రభాతవార్త

దేశంలో రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా అనాలోచితంగా నిరర్థకమవుతున్న ప్రాజెక్టుల్లో జిల్లేడు బండ ప్రాజెక్టు మాత్రమే ఉంటుందని ధర్మవరం నియోకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. మంత్రి సత్యకుమార్‌తోపాటు పట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జనసేన నేత మధుసుధన్‌రెడ్డితో కలిసి ఆయన ముదిగుబ్బ మండలం పొడరాళ్లపల్లి వద్ద ఉన్న జిల్లేడు బండ ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు పరిధిలో బలవంతంగా సేకరిస్తున్న భూమిని పరిశీలించి అక్కడ రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. చాలా మంది రైతులు కన్నీరు పెట్టుకుంటూ నేతల వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. జిల్లేడు బండ ప్రాజెక్టు పరిశీలించడానికి గతంలో తాము వచ్చినప్పుడు ఇక్కడ పరిస్థితి చూసి ఆశ్చర్యపోయామని, అసలు ప్రాజెక్టులు ఇలా కూడా కడతారా అనే సందేహం మాకు వచ్చిందన్నారు. రైతులతో కలిసి సమావేశం నిర్వహిస్తే.. మాకు ఎలాంటి గ్రామ సభలు వద్దు.. పురుగుల మందు ఇచ్చి తమకు విముక్తి కలిగించండి అని అన్నారంటే ఇక్కడ రైతులు ఈ ప్రాజెక్టును ఎంత వ్యతిరేకిస్తున్నారో అర్థం అవుతోందన్నారు. అసలు రైతులను కోరకుండా వారికి ఎలాంటి ఉపయోగం లేకుండా ప్రాజెక్టు ఎలా నిర్మిస్తున్నారో కూడా అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. అందుకే ఆ రోజు ఈ ప్రాజెక్టు విషయంలో ఒక అడుగు కూడా ముందుకు వేయనివ్వమని చెప్పామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే మాట చెబుతున్నామని శ్రీరామ్ అన్నారు. దీనిపై మంత్రి సత్యకుమార్‌తో కలిసి జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడుని కలిసామన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో మరొకసారి పూర్తి స్థాయిలో సమీక్షించి రైతుల అభిప్రాయాలు తీసుకొని వారు సమ్మతిస్తేనే నిర్మాణం ముందుకు సాగుతుందని శ్రీరామ్ అన్నారు. అంత వరకు ఈ ప్రాజెక్టు విషయంలో అడుగు ముందుకు వేయరని ఆయన భరోసా ఇచ్చారు. మరో ఎపు మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. 14 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పోలవరం ప్రాజెక్టు కూడా 2.6 కిలోమీటర్లు మాత్రమే ఉందని, కానీ ఇక్కడ 23 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఎనిమిది కిలోమీటర్ల మేర ప్రాజెక్టు నిర్మిస్తున్నారంటే ఆశ్చర్యం వేసిందన్నారు. ఎక్కడైనా ప్రాజెక్టులు వస్తే దాని వెనుక దశాబ్దాల పోరాటం ఉంటుందని, కానీ ఇక్కడ రైతులు అడగకుండానే వారు ఒప్పుకోకుండా బలవంతంగా భూములు లాక్కొని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారంటే దాని వెనుక ఉద్దేశం ఏంటో అర్థం అవుతోందన్నారు. 620 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు వలన ప్రయోజనం ఎంత ఉందనేది కూడా ఒకసారి సమీక్షించాల్సిన అవసరం ఉందని సత్యకుమార్ అన్నారు. మొత్తం అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత, రైతుల ఇష్టం ప్రకారం మాత్రమే ఇక్కడ ఏదైనా జరుగుతుందని, అలా కాకుండా ఒక్క ఇంచు కూడా ముందుకు వెళ్లదని సత్యకుమార్ హామీ ఇచ్చారు.

.పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుంది

- పరిటాల సునీత - సిఎంఆర్ఎఫ్ ద్వారా కష్టాల్లో ఉన్న కుటుంబాల్ని ఆదుకుంటోంది

- 15 మందికి సిఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

.పేద ప్రజల ఆరోగ్యంకోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 15 మందికి 11.10 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగాచెక్కులు తీసుకున్న లబ్దిదారులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య ఖర్చులతో అప్పుల భారంలో ఉన్న తమను ఆదుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యం కోసం ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఏ రోజు డబ్బు గురించి ఆలోచించలేదన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లోచికిత్స పొందుతున్నవారికి ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద వారికి ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఇలాంటి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తున్నారని సునీత అన్నారు. ఎవరైనా సరే అర్హత ఉండి, చికిత్సలకు సంబంధించిన బిల్లులు సమగ్రంగా అందిస్తే కచ్చితంగా సాయం అందుతుందని సునీత భరోసా ఇచ్చారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

నీలకంఠాపురం దేవస్థానములులో వేదపండితులతో చండీ హోమము

మడకశిర నవంబర్ 24 ప్రభాతవార్త

మండలపరిధిలోని నీలకంఠాపురం దేవస్థానములు లో చండీ హోమ పూజలను వేదపండితులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గణపతి హోమం, దేవతామూర్తులకు అభిషేక పూజలు నిర్వహించారు. లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ నీలకంఠాపురం దేవస్థానములు లో చండీ హోమాన్ని జరిపించారని వేదపండితులు తెలియజేశారు. నీలకంఠపురం దేవస్థానంల ఛైర్మన్ రఘువీరారెడ్డి దంపతులు పాల్గొని చిన్నారులకు కన్య పూజ, ముత్తైదువలకు సుహాసిని పూజలను నిర్వహించారు. చండి హోమం జరగడం శుభ సూచకమని వేద పండితులు తెలిపారు. హోమం ముగిసిన తరువాత నీలకంఠపురం దేవస్తాన ములలో ప్రత్యేక పూజలను నిర్వహించి మహామం గలహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నీలకంఠాపురం దేవస్థానములు కమిటీ చైర్మన్ వి. రఘు వీరారెడ్డి గారి కుటుంబ సభ్యులు. మహిళలు, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

చండి హోమంలో పాల్గొన్న రఘువీరా దంపతులు

కన్య పూజ చేసున్న రఘువీరా దంపతులు

జర్నలిస్టుల ఐక్యతతోనే ప్రగతి ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు

ఏకగ్రీవంగా నూతన కమిటీల ఎన్నిక

ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షులు పుల్లయ్య

గౌరవ అధ్యక్షులు ప్రకాష్ ను సన్మానిస్తున్న దృశ్యం

ప్రధాన కార్యదర్శి జగదీష్ ను సత్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు

హిందూపురం టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త

సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించే జర్నలిస్టులు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యతతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో హిందూపురం నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే విస్తృత సమావేశంకు హిందూపురం టౌన్, రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాల నుంచి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. పుల్లయ్య మాట్లాడుతూ హిందూపురంలో రెండున్నర దశాబ్దాలుగా విలేకరులకు ఇళ్ల స్థలాల సాధన సమస్యగా మారిందని, తాజాగా విలేకరుల కోసం ఎంపిక చేసిన స్థలంలో పేదల ముసుగులో వామపక్ష పార్టీ నాయకులు గుడిసెలు వేయించడం సరైంది కాదని తగు చర్యల కోసం జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 రాయితీ, ఇతర సంక్షేమ పథకాలపై మంత్రులు అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని త్వరలోనే సాధ్యమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులుజె.ప్రకాష్, రాంప్రసాద్, అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రామాంజనేయులు తదితరులు మాట్లాడారు. తదుపరి ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీలను ఎన్నుకున్నారు. నియోజకవర్గ గౌరవాధ్యక్షులుగా వార్త స్టాఫ్ రిపోర్టర్ జె. ప్రకాష్, సుబ్బరాయుడు, అధ్యక్ష, కార్యదర్శులుగా నాగేంద్ర, రాజగోపాల్, ఉపాధ్యక్షులు జబివుల్లా, సలహాదారులుగా రాంప్రసాద్, సుధాకర్ మొదలగువారు ఎన్నికయ్యారు. అదేవిధంగా పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా వార్త టౌన్ రిపోర్టర్ జగదీష్ తదితరులు, లేపాక్షి మండల అధ్యక్ష కార్యదర్శులుగా శశాంక్, వార్త రిపోర్టర్ సందీప్ మొదలగువారు, చిలమత్తూర్ మండల అధ్యక్షులుగా వార్త రిపోర్టర్ పవన్ కుమార్, కార్యదర్శిగా ఆంజనేయులు, ఇతర కార్యవర్గ ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదుపరి నూతన కమిటీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు.

అధైర్య పడవద్దు అండగా ఉంటాం

- ప్రభుత్వం నుంచి సాధ్యమైనంత వరకు సహకారం అందిస్తాం - ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్